
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 17 ఆగస్టు 2024 | పేజీలు 8



మీది ముల్లవాణి కుంట హెచ్ఎండిఏ లేక్స్‌లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ బ్లర్..

# దుండిగల్ మండలంలో..!

# చెరువుల పరిరక్షణ ఎవరిది..?

- రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఉన్నప్పటికీ పర్యవేక్షణ శూన్యం..
- జర్నలిస్టులు వివరణకై ప్రశ్నిస్తేనే తెలుసుకోలేని స్థితిలో సంబంధిత అధికారుల విధులు..?

-2లో




- దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి "మీది మూలవాణి కుంట" మళ్ళీ కబ్జా ప్రీకాస్ట్ ఫెన్సింగ్..
- లేక్ఐడి నెం.2800/E/07 హెచ్ఎండిఏ లేక్స్ సైట్‌లో ఉన్నప్పటికీ..! ఎఫ్‌టిఎల్ కోఆర్డీనేట్స్ బ్లర్..!
- గతంలో కబ్జాకు గురికాగా 2024 ఏప్రిల్ 16న రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ కూల్చివేతలు..
- మళ్ళీ అదేచోట ప్రీ కాస్ట్ ఫెన్సింగ్ నిర్మాణం.. గతంలో ఎకరం కబ్జాపై చర్యలు..
- దృష్టికి తీసుకెళ్ళి వివరణ కోరిన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామన్న మల్కాజిగిరి ఆర్డీవో..




డి.పోచంపల్లి "మీది ముల్లవాణి కుంట" లేక్ఐడి నెం.2800/E/07..




ముల్లవాణి కుంట చెరువులో గత ఏప్రిల్ 16న కూల్చిన చోటనే మళ్ళీ ఇలా నిర్మాణం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానస పుత్రిక "హైడ్రా" పేరు చెబితేనే కబ్జారులకు వణుకు పుట్టించే విధంగా ఉన్నప్పటికీ.. కొన్ని ప్రాంతాల్లో చెరువుల ఆక్రమణలపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో కబ్జాలకు గురవుతున్నట్లు తెలుస్తోంది.. దుండిగల్ మండలంలో గత ఏప్రిల్ 16న ఓ ప్రజాప్రతినిధి చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకున్న రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు.. మళ్ళీ అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో..! సదరు ప్రజా ప్రతినిధి యధావిధిగా ప్రీ కాస్ట్ ఫెన్సింగ్ నిర్మించాడు.. కూల్చి వేసినప్పటికీ మళ్ళీ నిర్మించారంటే సంబంధిత అధికారులకు తెలియకుండా సాధ్యమేనా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 16:

## ఢిల్లీలో రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ చైర్మన్ భేటీ... త్వరలో హైదరాబాద్ వస్తానని హామీ



- ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ముఖ్యమంత్రి
- పరిశ్రమలు, సేవా రంగాలను విస్తరించే సత్తా హైదరాబాద్‌కు ఉందన్న యంగ్ లి యు
- ముఖ్యమంత్రి విజన్ అద్భుతమని కొనియాడిన ఫాక్స్ కాన్ చైర్మన్

-3లో

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను.. కలెక్టర్ గౌతమ్ తనఖీ..

### కుక్కలు, కోతులబారినుండి ప్రజలను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది..

- నీరు, ఆహారము కలుషితం కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచన..
- మురుగు నీటి నిల్వలు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలి..
- దోమల వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలి..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు..

-3లో



# దుండిగల్ మండలంలో..! చెరువుల పరిరక్షణ ఎవరిది..?




మీది ముల్లవాణి కుంట చెరువులో స్పష్టంగా ప్రహరీగోడ..




గత ఏప్రిల్ 16న ముల్లవాణి కుంట కబ్జాను కూల్చివేస్తున్న అధికారులు.. ఫైల్ ఫోటో..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
చెరువుల్లో అక్రమ నిర్మాణాలు..!
కూల్చివేత..!

2024 ఏప్రిల్ 16న "మీది మూలవాణి కుంటలో" కూల్చివేతల నాటి "పెన్ పవర్" వార్త..

**గతంలో ఫెన్సింగ్ వేయగానే అప్పట్లోనూ వార్తా కథనాలు, స్థానికుల ఫిర్యాదులు అందిన వెంటనే.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కబ్జాను పరిశీలించి, సుమారు ఎకరం చెరువు కబ్జాకు గురైనట్లు గుర్తించారని, 2024 ఏప్రిల్ 16న కూల్చివేతలు జరిపినట్లు మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు.. మళ్ళీ అదే చోట ప్రీకాస్ట్ ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టారని ఆర్డీవోతో ప్రస్తావించగా స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేశామని తప్పనిసరి చర్యలు చేపడతామని ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ పేర్కొన్నారు.. చెరువుల ఆక్రమణలపై ఉపేక్షించేది లేదని అన్నారు..**

## ఒకసారి కూల్చివేసిన అధికారులు.. పర్యవేక్షణ మరిచారా..?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.332 "మీది మూలవాణి కుంట" లేక్ఐడి నెం.2800/%జు%/07.. చెరువులో గతంలో మట్టినింపి 2024 ఏప్రిల్ నెలలో దుండిగల్‌కి చెందిన ఓ ప్రజాప్రతినిధి ప్రీ కాస్ట్ ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టగా.. స్థానికుల ఫిర్యాదులు, వార్తా పత్రికా కథనాలతో 2024 ఏప్రిల్ 16న రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. అంతటితో చేతులు దులుపుకుని పర్యవేక్షణ మరిచారని అర్ధమవుతుంది.. కూల్చివేసిన ఫెన్సింగ్ మళ్ళీ యధావిధిగా నిర్మించడమే అందుకు నిదర్శనం.. ఇక్కడ హాస్యాస్పదం ఏంటంటే..! పెన్ పవర్ ప్రతినిధి వివరణకై ప్రశ్నించే వరకు అధికారులకు తెలియకపోవడం శోచనీయం.. ప్రస్తుతం ప్రీ కాస్ట్ ప్రహరీగోడ నిర్మించిన ఆక్రమణ దారులు.. ఫ్యాబ్రికేషన్ కంపెనీ వారికి అద్దెకు ఇచ్చినట్లు, సంబంధిత ఫ్యాబ్రికేషన్ నిర్వాహకులే పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు..

## చెరువుల పరిరక్షణ.. పర్యవేక్షణ ఎవరిది..?

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలో చెరువులకు, కట్టుకాలువలకు రక్షణలేదని ఆక్రమణకు గురవుతున్న చెరులతో తేటతెల్లం అవుతుంది.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ బాచుపల్లి ఎర్రకుంట చెరువును పరిశీలించిన సుమారు ఐదు గంటల వ్యవధిలోనే..! బాధ్యతగా జంబో ఇటాచ్చీలతో అర్ధరాత్రి, చెరువు ఆక్రమణపై కూల్చివేతలు ప్రారంభించి 24. గంటల్లో నేలమట్టం చేసింది మొన్ననే చూశాం.. కొందరు అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి, చెరువు ఆక్రమణలను కూల్చివేయలేని చెరువులు ఉన్నాయి.. బహుదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద బొబ్బాఖాన్ చెరువు నాలా 17 గుం.(2000 గజాలు) కబ్జా చేసినట్టు అధికారుల ఉమ్మడి సర్వేలో తేల్చిందే..! మరి ఏడాదిగా చర్యలేవి..? అధికారుల నిర్లక్ష్యమా..? ఆమ్యామ్యాలు దండుకుంటున్నారా..? అక్రమార్కులపై కేసుల నమోదు ఎందుకు లేదు..? నాలాలు పూడ్చేసి, చెరువులు ఆక్రమించిన అక్రమార్కులపై చర్యలు చేపట్టడంలో అధికారులు ఎందుకు విఫలం అవుతున్నారు..? ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో, హైడ్రాను ఏర్పాటు చేయాల్సిన దుస్థితి ఏర్పడటానికి కారణం సంబంధిత అధికారులేనని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

- మొదటి పేజి తరువాయి

చెరువులు ఉన్న ప్రతిచోటా ఎఫ్‌టిఎల్, బఫర్ స్థలాలు ఉండటం మామూలే.. అవి పట్టా భూములైనా..! ప్రభుత్వ భూములైనా..! మట్టి నింపకూడదు, ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు.. ఈ విషయం సంబంధిత అధికారులతో పాటు అందరికీ తెలిసిందే..! అయినప్పటికీ చెరువులపై సంబందిత అధికారులకు అవగాహనా రాహిత్యమో..! లేక సహకరించే ధోరణితో నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియదు కానీ.. పత్రికా విలేఖరులు ప్రశ్నిస్తేనే పట్టించుకునే విధంగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో హైదరాబాదుకి నీటి సంక్షోభం దరి చేరకుండా.. చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కు పాదం మోపడానికి..! నిర్దిష్టమైన దృఢ సంకల్పంతో ప్రత్యేకంగా "హైడ్రా"ను ఏర్పాటు చేశారు.. ఒక పవర్ ఫుల్ ఐపీఎస్ అధికారి ఏవి రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు.. మరొకరు చైర్మన్‌గా ఉంటే, హైడ్రాను నీరుగార్చే ప్రమాదం ఉన్నందున స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ హైడ్రా టీమ్‌కు చైర్మన్‌గా ఉండటం శుభ పరిణామంగా, హైదరాబాదు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..




మీది ముల్లవాణి కుంటలో 2024 ఏప్రిల్ 16న అధికారుల చర్యలు.. ఫైల్ ఫోటో..

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను.. కలెక్టర్ గౌతమ్ తనఖీ..

## కుక్కలు, కోతులబారినుండి ప్రజలను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది..






- నీరు, ఆహారము కలుషితం కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచన..
- మురుగు నీటి నిల్వలు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలి..
- దోమల వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలి..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 16 :** మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు మేడ్చల్ మున్సిపాలిటీ పరిదిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల బారిన పడిన బాధితులకు సత్వర చికిత్స చేసి ఆ కుక్క కాటు గురైన వారు ఏ ప్రాంతానికి చెందినవారో తెలుసుకొని ఆ ప్రాంత మున్సిపల్ కమిషనర్ కి సమాచారం అందజేయాలని ఆదేశించారు.. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయిస్తారని పేర్కొన్నారు. వీధి కుక్కలు, కోతులబారినుండి ప్రజలను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. పరిస్థితులు మారుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తుంటాయని, నీరు, ఆహారము కలుషితం కాకుండా, మురుగు నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.. రాపిడ్ టెస్ట్ కిట్ట్ ద్వారా బ్లడ్ శాంపిల్స్ తీసుకొని పరీక్షించి తీవ్రతను బట్టి జ్వర నిర్ధారణ చేసి అత్యవసరమైన వైద్యసాయం అందించాలని, డెంగ్యూ జ్వరము మార్క్ చేసిన ప్రాంతాలను గుర్తించి మున్సిపల్ స్థాయి సిబ్బంది, గ్రామీణ స్థాయి సిబ్బంది ద్వారా దోమల వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు.. తదనుగుణంగా ఆసుపత్రులలో కావలసిన మందులు, బెడ్లను, రాపిడ్ టెస్ట్ కిట్స్‌ను అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, డెంగ్యూ జ్వరము వ్యాప్తి చెందకుండా ప్రత్యేకమైన వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ వైద్యం అందేటట్లు వైద్య అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భముగా సమీకృత సలహా పరీక్ష కేంద్రంను, ఆయుష్ విభాగం, ఫార్మసీ, ల్యాబ్, ఇన్- పేష%శీ%ట్, ఔట్-పేషంట్ విభాగాలను పరిశీలించిన అనంతరం ల్యాబ్‌లో అవసరమైన ఆధునికమైన టెస్టింగ్ ఎక్విప్మెంట్ లను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డిఎంహెచ్ఓ రఘునాథ్ స్వామి, (జిల్లా వైద్యాధికారి) నాగిరెడ్డి మేడ్చల్ మున్సిపల్ కమిషనర్, వైద్య సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు..





# ఢిల్లీలో రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ చైర్మన్ భేటీ... త్వరలో హైదరాబాద్ వస్తానని హామీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లి యు కలిశారు. రేవంత్ రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు పలు కంపెనీల ప్రతినిధులు ఆయనను కలుస్తున్నారు. ఇందులో భాగంగా ఫాక్స్ కాన్ చైర్మన్... దేశ రాజధాని లోని ముఖ్యమంత్రి అధికారిక నివా సంలో రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. త్వరలో హైద రాబాద్‌ను సందర్శిస్తానని ఈ సంద ర్భంగా యంగ్ లి యు తెలిపారు. పరిశ్రమలు, సేవా రంగాలను విస్తరించే సత్తా హైదరాబాద్‌కు ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటులో ముఖ్యమంత్రి విజన్ అద్భుతమని కొనియాడారు. హైదరాబాద్‌లో పెట్టుబడులకు సానుకూలత ఉందన్నారు.

# స్వర్గీయ పగడాల భరత్ 23వ జయంతి

## అన్నం ఫౌండేషన్ అనాథలకు అన్నదానం





**ఖమ్మం, పెన్ పవర్, ఆగష్టు 16:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్ తనయుడు ఏఐవైఎఫ్ నాయకులు అమరజీవి కామ్రేడ్ పగడాల భరత్ ఈ మధ్య కాలంలో అకాల మృతి చెందాడు. తన ఆత్మకు శాంతి కలగాలని పగడాల భరత్ 23వ జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో స్థానిక ఇందిరా నగర్ ఏరియాలోని అన్నం సేవా ఫౌండేషన్ లో పగడాల మల్లేష్ అనాథల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్, అన్నం సేవా ఫౌండేషన్ ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు, సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హనుమంతరావు, 14వ డివిజన్ సిపిఐ కార్యదర్శి ప్రతానపు రామనాథం మాట్లాడుతూ. అమరజీవి కామ్రేడ్ పగడాల భరత్ సిపిఐ పార్టీ ప్రజా సంఘం అయిన ఏఐవైఎఫ్ లో చురుకైన పాత్ర పోషించారని, సౌమ్యుడు మృదు స్వభావం కలిగిన వ్యక్తి అని, అందరితో అప్యాయంగా పలకరించేవారని,





అటువంటి వ్యక్తి అనుకోకుండా మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.. పగడాల భరత్ జయంతి నేడు జరుపుకోవడం అత్యంత బాధాకరమని ఇదే రోజు గత సంవత్సరం తను స్వయంగా పుట్టిన రోజు కొత్తగూడెం గ్రామంలో జరుపుకున్నారని అటువంటి వ్యక్తి నేడు లేకపోవడం విచారకరమన్నారు . అమరజీవి పగడాల భరత్ ఆశయాలు కొనసాగిస్తామని తెలుపుతూ తన జయంతి ఈసందర్భంగా అనాథలకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాయల అవినాష్, మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, సహకార సంఘ పోతురాజు వెంకటేశ్వర్లు, పగడాల శ్రీనివాసరావు, చాగంటి వెంకట నరసయ్య, పగడాల వెంకటేశ్వర్లు, పర్వత సైదులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దుండిగల్ మాజీ సర్పంచ్..

**మైనంపల్లి, కొలను హనుమంత రెడ్డి సమక్షలో చేరిక..**

కుత్బుల్లాపూర్, పవర్, ఆగష్టు 16: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పరిపాలన దక్షతకు ఆకర్షితులై దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద ప్రజల కోసం రైతుల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్ యాదవ్, శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు.



దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్‌కు కాంగ్రెస్ కండువా కప్పిన మైనంపల్లి..



# సెరినిటి పాఠశాలలో విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 16** విష్ణు సహస్ర నామ స్తోత్రము పారాయణ అత్యంత ప్రాధాన్యత గలిగన వైధిక ప్రార్ధనలలో ఒకటి అని, వెయ్యి నామాలతో ప్రార్ధన చేయటమని విశ్వ విష్ణు సహస్ర నామ సంస్థాన్ సభ్యులు కమల కుమారి తెలియజేశారు. ప్రముఖ హెూమియో వైద్యులు, సంఘం సభ్యులు పద్మజారావు మాట్లాడుతూ.. మొదటి గా విష్ణు సహస్ర నామ స్తోత్రం మహాభారతం లో అనుశాసనిక పర్వంలో 149 వ అధ్యాయంలో ఉందని తెలిపారు. ఈ స్తోత్రం పారాయణ సకలవాంచితార్ధఫలదాయకమని సంఘం రాధికా మహీంద్రీకర్ తెలిపారు. విష్ణు సహస్ర నామం జపించడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తీని మెరుగుపరుచుకోవడంతో వారి చదువు పై బాగా దృష్టి పెట్టడానికి, ఉచ్చారణ మెరుగుపరచడానికి సహాయపడుతుందనీ



పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. అందుకే 1000 విద్యార్థులచే ఈ విష్ణు సహస్ర నామ స్తోత్రం పారాయణ నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్రి లక్ష్మణ్ రెడ్డి విద్యాసంస్థల ముందు విద్యార్థి సంఘ నాయకుల దర్నా...






**దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 16:** ఇంజనీరింగ్ సీట్ల అడ్మిషన్ ల విషయంలో లక్షల రూపాయలు తీసుకుని ఆఖరి నిముషంలో అడ్మిషన్ లు, సీట్లు లేవంటూ చేతులెత్తేసిన దుండిగల్ లోని మర్రి లక్షణ్ రెడ్డి విద్యాసంస్థల ముందు విద్యార్థి సంఘ నాయకులు శుక్రవారం దర్నా నిర్వహించారు.. ఇదేమని ప్రశ్నిస్తే మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తామని అంటూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న దుండిగల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్, మర్రి లక్ష్మణ్ రెడ్డి మేనేజ్మెంట్ ఫార్మసీ కళాశాల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దీంతో కళాశాల సిబ్బంది కి విద్యార్థి సంఘాల మధ్య గొడవ, తోపులాట జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు మర్రి రాజశేఖర్ రెడ్డి పై చర్యలు తీసుకుని కలశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# నేడు విద్యుత్ అంతరాయం



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ,ఆగస్టు 16** విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా 11 కేవి శిల్పా నగర్ ఫీడర్ పరిధిలోని నేడు మధ్యాహ్నం 12 నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ జె.కామేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శిల్పా నగర్, మోడీ అపార్ట్మెంట్, లోటస్ కాలనీ, శివ సాయి కాలనీ, సత్యనారాయణ కాలనీ, బిబిసి కాలనీ నాగారంలోని సాయి వెంకటాద్రి కాలనీ, ఎస్సీ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఓం సాయి నగర్, అన్నపూర్ణ ఎన్క్లేవ్, కేబుల్ కాలనీ, బాల్ రాజ్ రెడ్డి నగర్, మల్లికార్జున నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, అలాగే 11 కేవి బాబు రెడ్డి కాలనీ ఫీడర్, 11 కేవి ఎస్వి నగర్ ఫీడర్ పరిధిలోని ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శిల్పా నగర్, మోడీ అపార్ట్మెంట్, లావణ్య ఎన్క్లేవ్, ప్రగతి ఎన్క్లేవ్, చక్రదార ఎన్క్లేవ్, బాబు రెడ్డి కాలనీ, లోటస్మినగర్, లాటస్మినగర్ కాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ, ఎస్వి నగర్, పిఎంఆర్ ఎన్క్లేవ్, ఎస్ఎంహెచ్ ప్లాజా, వెంకటాద్రి కాలనీ, మామిళ్ల నారాయణ కాలనీ, వివిఎస్ఎన్ గార్డెన్, బ్రహ్మయ్య కాలనీ, ఈశ్వర పురి కాలనీ, సాయి నివాస్ నగర్, జిపి కాలనీ, సాయి శుక్ల కాలనీ, కెకె గార్డెన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

# చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయం లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు





**మేడ్చల్ జిల్లా బ్యూరో ,పెన్ పవర్ ,ఆగస్టు 16:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయం శుక్రవారం వరలక్ష్మీ దేవి నామస్మరణంతో మార్మోగిపోయింది. చీర్యాల ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కీసర మండల పరిధిలోని శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతాలు ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతుల చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ భక్తులు ఈ వ్రత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వాళ్ళ మొక్కులు చెల్లించుకున్నారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన..రెడ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వాన దంచికొడుతోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉదయం నుంచి ఎండగా ఉన్న వాతావరణం .. సాయంత్రానికి ఒక్కసారిగా మారిపోయింది. అప్పటికప్పుడు మబ్బులు కమ్ముకొని వాన కురుస్తోంది.హైదరాబాద్ లో భారీ వర్షాలు ఉన్నాయి .. జాగ్రత్త అని నిన్న గురువారం వాతావరణ శాఖ ఎల్లో జారీ చేసినట్లుగానే నగరంలో వర్షం కురుస్తోంది. గంటన్నర నుంచి కురుస్తున్న వర్షానికి గచ్చిబౌలి, బయోడైవర్సిటీ, ఐకియా నుంచి హైటెక్ సిటీ వెళ్లే దారిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. %×నిము% జంక్షన్ వద్ద వర్షం తగ్గినప్పటికి ట్రాఫిక్ జాం కొనసాగుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రంగంలోకి దిగిన రాయదుర్గం, మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు.మరోవైపు లక్డీకాపూల్, ట్యాంక్ బండ్ పరిసరర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, పంచాగుట్ట, ఎస్ ఆర్ నగర్, అమీర్ పేట్ లలో కూడా వర్షం పడింది. సికింద్రాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. అల్వాల్, మచ్చ బొల్లారం, జవహర్ నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రానున్న గంటల్లో హైదరాబాద్ నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇవాళ(శుక్రవారం ఆగస్టు 16, 2024న) రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## దివ్యాంగుడైన కొడుకుపై కసాయి తండ్రి వివక్ష.. వదిలేసి రావాలని భార్యకు ఆర్డర్..



**హైదరాబాద్ పెన్ పవర్:** దివ్యాంగుడిని కన్నావంటూ భార్యను దూరం పెట్టాడు ఓ కసాయి భర్త.. మానవత్వం మంటగలిపే ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో జరిగింది. అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలో భర్త ఇంటిముందు కొడుకుతో కలిసి న్యాయపోరాటానికి దిగింది బాధితురాలు వివరాల్లోకి వెళితే.. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడకు చెందిన బాధితురాలు అలేఖ్యకు దివ్యాంగుడైన కొడుకు జన్మించాడు. అయితే దివ్యాంగుడైన కొడుకును వదిలేసి వస్తేనే.. ఇంటికి రావాలని అలేఖ్య భర్త ఉదయ్ కుమార్ షరతు పెట్టాడు. ఇందుకు అలేఖ్య ఒప్పుకోకపోవడంతో ఆమెను ఇంటికి రావొద్దని వదిలివెళ్లాడు. కన్న కొడుకును అలా ఎలా వదిలేయాలి.. అని ఎంత చెప్పినా వినిపించుకోలేదు. దీంతో బాధితురాలు భర్త ఉదయ్ కుమార్ ఇంటిముందు న్యాయపోరాటానికి దిగింది. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటి ముందుకు బైఠాయించింది. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులకు, భర్త కుటుంబ సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

# మహిళలను కించపరిస్తే సహించేది లేదు

**మహిళా లోకానికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి**
**మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత**



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 16**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరుస్తూ బస్సుల్లో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేయండి అంటూ అత్యంత హేళనగా మాట్లాడిన కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. తెలంగాణ మహిళల పట్ల ఇంత అవమానకరంగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని మహిళలు ఒక ముక్త కంఠంతో ఖండించాలని ఆమె సూచించారు. మాజీమంత్రి కేటీఆర్ ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు తనవంతు సలహాలు సూచనలు చేస్తూ తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలన్నారు. కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడమనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి, అహంకారానికి నిదర్శనమని ఆమె అన్నారు. తెలంగాణ ఆడపడుచులతో పాటు తన ఇంటి ఆడపడుచులను సైతం అవమానించుకునే విధంగా మాట్లాడిన కేసీఆర్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు.

# భూతగాదాలతో తండ్రిపై దాడి.. అది చూసి షాక్ తో కూతురు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** అనుకోని ఘటన.. తగాదాలతో తండ్రి పై ప్రత్యర్థుల దాడి.. ఒకేసారి ముగ్గురు దుండగులు తండ్రిపై పడి కర్రలు, రాళ్లతో కొడుతుంటే.. ఆ పసి హృదయం తట్టుకోలేకపోయింది.. నాన్నా నాన్నా.. అంటూ బోరున ఏడ్చింది.. అయినా ఆ కసాయిలు తండ్రిని వదలకుండా కొడుతుంటే.. గుండెలు పగిలేలా ఏడ్చి కుప్పకూలింది.. తండ్రిపై దాడిని తట్టుకోలేక 14ఏళ్ల బాలిక ప్రాణాలొదిన ఘటన సూర్యాపేటలో జిల్లాలో జరిగింది. సూర్యాపేట జిల్లాలో దారుణం జరిగింది. భూతగాదాలతో తండ్రిపై కొందరు వ్యక్తులు చేయగా.. ఆ దృశ్యాలను చూసిన కూతురు షాక్ తో స్పాట్ లోనే చనిపోయింది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలం డి. కొత్తపల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. డి. కొత్త పల్లికి చెందిన కాసం సోమయ్యకు కదారి సైదులు, కదారి సోమయ్య, కాసం కళింగం కు మధ్య గత కొంత కాలంగా భూతగాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఆగస్టు16, 2024 వారి మధ్య మరోసారి గొడవ జరిగింది. కాసం సోమయ్య పై నిందితులు ముగ్గురు కర్రలు, రాళ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. తండ్రిపై రాళ్ళు, కర్రలతో ఒకేసారి ముగ్గురు నిందితులు దాడి చేయడంతో ఆ ఘటన చూసిన కాసం సోమయ్య కూతురు కాసం పావని (14) షాక్ కు గురై స్పృహతప్పి పడిపోయింది. స్థానికులు వచ్చి చూడగా అప్పటికే మృతిచెందింది. పావని మృతదేహంపై పడి ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రోదించడం పలువురిని కంటతడి పెట్టించాయి.

దాడి విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. కాసం సోమయ్యపై దాడి చేసిన ముగ్గురు నిందితులు కదారి సైదులు, కదారి సోమయ్య, కాసం కళింగం లపై కే సు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పావనీ మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ కు తరలించారు.

# అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈరోజు పలమనేరు లో,ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా, అన్నా క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ. .. రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను, పునః ప్రారంభించడం జరిగిందని, గత ప్రభుత్వం పేదవారికి పెట్టే భోజనాన్ని లాక్కుందని, చంద్రబాబు నాయుడు సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని, ఎన్టీఆర్ ఆశయసాధనకు అనుగుణంగా, పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, తెలుగుదేశం ప్రభుత్వం, అన్నా క్యాంటీలను పునః ప్రారంభించిందని, ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి తెలియజేశారు.

గత ప్రభుత్వం ఇక్కడ ఉన్న క్యాంటీన్ మూసివేస్తే, ఎన్టీఆర్ విగ్రహం వద్ద రెండు సంవత్సరాలు దాతల సహకారంతో, తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో పేదలకు అన్నం పెట్టే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఆయన మాట్లాడుతూ.... తమిళనాడు గవర్నమెంటును చూసి మనం నేర్చుకోవాలని, డిఎంకె, ఏడీఎంకే ఏ పార్టీ ఉన్నా అమ్మ క్యాంటీన్ లను నిర్వహిస్తున్నారు అని ఈ క్యాంటీన్లు



ఎల్లవేళలా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు.

దాతలు, స్వచ్ఛంద సంస్థలు చాలామంది ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నారని తెలియజేశారు.

ఈరోజు ఈ అన్న క్యాంటీన్లో, బ్రేక్ ఫాస్ట్ ఉచితంగానే నాగరాజు, ఖాజాపీర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. పంజాణి ఎక్స్ ఎంపీటీసీ చెంగారెడ్డి ఈరోజు 20 వేల రూపాయలు అన్నా క్యాంటీన్ నిర్వహణకు ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

ప్రతిరోజు వెయ్యి మందికి ఈ క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు భారీ యంత్రాల పని గంటలు పెంచండి

**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి కాలరీస్ చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, మణుగూరు ఏరియా లో అధికారిక పర్యటన లో భాగంగా డైరెక్టర్ ( పీ, పి) జి వేంకటేశ్వర రెడ్డి, మరియు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు సంబందిత అధికారుల తో కలిసి, మణుగూరు ఏరియా లోని మణుగూరు ఓసి ని సందర్శించారు.

ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఓసిని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి మరియు ఓబిడ వెలికితీత ప్రక్రియను పరిశీలించిన అనంతరం క్వారిలోని 640 ఆర్ ఎల్ కోల్ బెంచ్ వద్దకు వెళ్ళి భారీ యంత్రాల ద్వారా లోడింగ్ చేస్తున్న పరిశీలించారు, ఎంఎన్‌జిఓసిఎల్ యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, రవాణా మరియు నాణ్యత మొదలగు వాటి గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎన్‌జిఓసి సిహెచ్‌పి చేరుకొని అక్కడ బొగ్గు నిల్వలను, బొగ్గు లోడింగ్ విధానాన్ని పరిశీలించారు.

ఈ సంధర్భంగా చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ డిమాండ్ కి తగ్గ బొగ్గు ఉత్పత్తి రవాణా నిరాట%శీ%కంగా జరగాలంటే ముందస్తు ప్రణాళికలతో రోజు వారి బొగ్గు సరఫరా చేయడం తో పాటు బొగ్గు నిలువలు ఎల్లపుడు సిద్ధంగా ఉండేలా సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించాలి. శ్రామిక శక్తి,యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో పని



గంటలు వినియోగించుకుని రక్షణతో కూడిన లక్ష్యాలు సాధించాలి అలాగే బొగ్గు సరఫరా చేయుటకు బెల్ట్ సిస్టమ్ ఎలాంటి అంతరాయం లేకుండ పూర్తి స్థాయి లో బొగ్గు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే కోల్ పిక్కింగ్ సక్రమంగా జరుపుతూ నాణ్యమైన బొగ్గును వినియోగదారుల కు సరఫరా చేయాలని సూచిస్తూ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలన్న ఓబి వెలికితీత సకాలంలో నిర్దేశిత లక్ష్య%శీ% ప్రకారం పూర్తి చేయాలని, భారీ యంత్రాలను రోజుకు 24 గంటలలో ప్రస్తుతం కేవలం 13 లేదా 14 గంటలు మాత్రమే వినియోగిస్తున్నామని దీని వల్ల ఉత్పత్తి ఉత్పాదకత తగ్గుతోందని, కాబట్టి భారీ యంత్రాల పని గంటలను 18 గంటలు నిరాటంకంగా వినియోగించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాకాలపు నీరు క్వారీలలో నిలువ ఉండి, బొగ్గు ఉత్పత్తి, సరఫరాకు ఆటంకం కలుగకుండా సరిపడా మోటర్లను ఏర్పాటు చేసుకొని నీటి పంపింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ , ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్‌జిఓసిప శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం పి వీరభద్ర రావు , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ప్రాజెక్ట్ ఇంజినీర్ రమేశ్, మేనేజర్ ఎంఎన్‌జిఓసి రాజేశ్వర రావు , ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, సేఫ్టీ అధికారి ఎంఎన్‌జిఓసిం భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొనారు.

# దేశానికి స్వతంత్రం వచ్చిన మా గ్రామానికి ఇంకా రాలేదు

**1భారతదేశంలో మా గ్రామం ఉందా లేదా**

**1ఇరిగేషన్ అధికారులు రాళ్లకత్వ గ్రామస్తుల గోడు వినండి.**

**మైనింగ్ అధికారులు మా పైన దయ చూపండి.**

**హైదరాబాద్ పెన్ పవర్:**పటాన్చెరు నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంకర క్వారీ క్రషర్లపై రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఉద్దేశంతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది దేశానికి స్వాతంత్రం వచ్చిన మా గ్రామానికి ఇంకా రాలేదని చెరువు కుంటలను పాడిపంటలను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేసి గ్రామాన్ని రక్షించినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని రాళ్లకత్వ గ్రామ ప్రజలు భావిస్తున్నారు మా గ్రామం భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదా లేదా .మా గోడును ఎందుకు పట్టించుకుంటలేరు అని తీవ్రంగా మండిపడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దు చేయాలని లేనియెడల గ్రామాన్ని రక్షించుకోవడం కోసం పిల్లోడి నుండి ముసలోడి వరకు ప్రాణాలను ఫణంగా పెట్టి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఏదైనా అవంచనీయ సంఘటనలు తలెత్తితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు బాధ్యత వహించాల్సిందిగా పత్రిక ముఖంగా తెలియజేయుచున్నాము అన్నారు.

# మృతుడు కోల ప్రతాప్ కుటుంబానికి ఆర్థిక సాయం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూరు ఎం: మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన కోల ప్రతాప్ గత కొన్ని రోజులుగా అన్నారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది... విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మృతుడు కోల ప్రతాప్ (రెడ్డి) గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఖూజూ% చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,%ఖూజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోల లక్ష్మయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న ,శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు, నాయకులు జన్నాయికోడే యుగేందర్, పైళ్ల బుచ్చిరెడ్డి, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేశం, రాచమల్ల జగదీశ్వర్, యాస నర్సి రెడ్డి,సుల్తాన్ పురుషోత్తం, దేవరకొండ రాం, ఎలబోయిన లింగయ్య, ఆలేటి నర్సింహా, జన్నాయికోడె మురళి, చిత్తర్ల అనిల్, తొండల అనిల్, యాస సుబాష్ రెడ్డి,దిగోజు భరత్ , నంగునూరి శివ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్య.



**హైదరాబాద్ పెన్ పవర్:**)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది. మణుగూరులో నివాస ముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలం లోనే కుప్పకూలి పోయి ప్రాణాలు విడిచాడు. మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండె పోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే బంధవులు ఆమెను హాస్పిటల్‌కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు.
దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మరింత కుంగిపోయింది. వీరికి ముగ్గురు కుమారులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగూరు లో అంటూ వ్యవసాయ పనులు చూసుకునే దంపతులు ఇద్దరు ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది. ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతి చెందడం తో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య %-% శంకరమ్మ దంపతుల మృతితో వారు నివాసముండే, బాలాజీ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి, వృద్ధ దంపతుల మృత దేహాలను చూసి బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు...

## రుణమాఫీ కాలేదని రైతుల్లో ఆందోళన

**1 చేతకాని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డివెంటనే రాజీనామా చేయాలి**

**1భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆగస్టు 15 లోపు 2 లక్షల లోపు రుణమాఫీ చేస్తా అని రైతులను మభ్య పెట్టాడని భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చేతగాని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు వెంటనే రాజీనామా చేయాలని కోరడం జరిగింది,రెండు లక్షలు దేవుడు ఎరుగు లక్షలోపు ఉన్నవారికి రుణమాఫీ కాలేదని పాసుబుక్ ఆధారంతో రుణమాఫీ చేస్తానని రేషన్ కార్డుకు అనుసంధానం సరికాదని గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని రైతుల యొక్క రుణమాఫీ సమస్యను వెంటనే అధికారులతో పరిశీలింప చేసి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది. లేని పక్షాన రుణమాఫీ కానీ రైతులతో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది.

# ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** వేరే రాష్ట్రాల నుండి భద్రాచలం కు వచ్చే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన పాత తరం కళాకృతులు మరియు వాటి చరిత్ర తెలిసే విధంగా మ్యూజియములో పొందుపరచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.
శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను ఆయన సందర్శించి, మ్యూజియం లోని పాత తరానికి సంబంధించిన కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండి భక్తులతో పాటు, పాపికొండలు తిలకంచడానికి టూరిస్టులు అధికంగా వస్తారని, వారు తప్పని సరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియమును టూరిస్ట్ స్పాట్గా చేయాలంటే మ్యూజియమును ఇంకా అభివృద్ధి చేయాలని, అలాగే ఆదివాసి గిరిజన గ్రామాలలో పాతతరం సంతతికి చెందిన ఇండ్లు, గిరిజన కుటుంబాలు, గొడ్డు గోదా పాతకాలం



అరకలు, బుట్టలు వారు ధరించే నగలు అన్నీ ఉండే విధంగా ఏర్పాటు చేసుకొని, గిరిజన మ్యూజియం సందర్శనకు వచ్చిన వారికి ఆ పల్లెటూరులో ట్రైబల్ కల్చర్ మరియు ఆదివాసి వంటకాలు పాత తరం వస్తువులు బస చేయడానికి పూరి గుడిసెలు ఉండే విధంగా చూసుకుంటే వచ్చిన టూరిస్టులు అక్కడ బస చేసి వారు అనుభూతి చెంది ఆనందిస్తారని, అక్కడి గిరిజనుల జీవన విధానాలు టూరిస్టులకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంను టూరిస్ట్ స్పాట్గా తయారు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, చలపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని, ఇంకా ఎన్నో హామీలు ఎన్నికల ముందు మానీ పేస్టోలో ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో 22న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్,మండల కార్యదర్శి తాటి రాజు ప్రజలకు పిలుపునిచ్చారు.
స్థానిక గుడిపాడు లో చలో హైదరాబాద్ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువకులు,మహిళలు, తదితరు అన్ని వర్గాల ప్రజాలు సమస్యలతో నిరంతరం సతమతమవుతూనే ఉన్నారని, వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి రక్షించడానికి ఎంఎస్పీ కోసం కేంద్రంతో కొట్లాడటం తో పాటు అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాల్సి ఉన్నదని, అలానే పాత రుణాలు మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వాల్సి ఉందని కార్మికులకు కనీస వేదం చట్టం అమలు చేసి వారికి ఏడాది 12 వేల పెన్షన్ కూడా అమలు చేయాల్సి ఉందని,నిరుద్యోగ ఖాళీలన్నిటిక శేత పత్రం ప్రకటించాల్సి ఉందని వారు అన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని ఆరు గ్యారంటీలో ఇంకా ఎన్నో హామీలు ఇచ్చి ఉందని వాటిని వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, ధరణి సమస్యను పూర్తిగా రద్దు చేయాలని, వాస్తవ సాగదారులందరికి రైతు భరోసా అందించాలని 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని కౌలు రైతులను గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుంప రాగవులు, మారుతి శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.